


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 22-07-2025 | సంపుటి - 24 | సంచిక - 77 రూ : 4 | పేజీలు: 8




## 42 శాతం రిజర్వేషన్లను చేర్చడం అసాధ్యం

- సుప్రీంకోర్టు తీర్పుల గురించి తెలిసీ సీఎం డిమాండ్ చేయడం బీసీలను మోసగించడమే
- భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు

దిల్లీ: తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ముందస్తు న్యాయసమీక్ష లేకుండా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం సాధ్యం కాదని భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు స్పష్టం చేశారు. 9వ షెడ్యూల్‌తో ముడిపెట్టకుండా రాష్ట్ర సర్కారే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భాజపా తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి దిల్లీకొచ్చిన ఆయన సోమవారం ఇక్కడి తెలంగాణ భవన్‌లో విలేకరులతో

తరువాయి 2లో

# కలెక్టర్లు కదలాలి

### క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి

- వారి పనితీరుపై రోజువారీగా సీఎస్, సీఎంవో నివేదికలివ్వాలి
- అజాగ్రత్తగా ఉంటే ఎవరినైనా ఉపేక్షించేది లేదు
- రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు
- 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- ప్రతి కలెక్టర్ ఖాతాలో రూ.కోటి అత్యవసర నిధులు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో



## దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- 214 మంది లబ్ధిదారులకు సాయం పంపిణీ



చింతకాని: రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఇళ్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం గాంధీనగర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన సోమవారం భూమిపూజ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం చింతకానిలో 214 మంది లబ్ధిదారులకు రెండో విడత పెండింగ్‌లో ఉన్న రూ.4.63 కోట్ల దళితబంధు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నిధులతో ఏర్పాటు

తరువాయి 2లో



2లో

## ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

- ఆయన్ను అవిశ్రాంత పోరాటయోధుడిగా అభివర్ణించిన కాంగ్రెస్

దిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోమవారం 83వ పడిలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటు ప్రాంగణంలోని కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యాలయం(సీపీపీ)లో పార్టీ ఎంపీలు ఖర్గే జన్మదిన వేడుకను నిర్వహించారు. కాంగ్రెస్ ప్రధాన

తరువాయి 2లో

## 'కుమురంభీం కన్జర్వేషన్ రిజర్వ్' నిలిపివేత

- ప్రభుత్వం ఉత్తర్వులు
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రులు, ఆదివాసీ నాయకులు

హైదరాబాద్: 'కుమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్'ను ఏర్పాటుచేస్తూ ఇచ్చిన జీఓ 49ని రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపేసింది. ఈ మేరకు అటవీశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్, మహారాష్ట్రలోని తాడోబా టైగర్ రిజర్వ్‌ల మధ్య టైగర్ కారిడార్ ప్రాంతాన్ని 'కుమురం భీం కన్జర్వేషన్'గా

తరువాయి 2లో



## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల.. పెట్టుబడులే మన టార్గెట్: సీఎం



- 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఐటీ కంపెనీలకు మూడు

### రీజియన్లు అనుకూలం

ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తరువాయి 2లో

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

- బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన కేసులో నోటీసులు
- విచారణకు హాజరు కావాలంటూ తేదీలు ఖరారు చేసిన ఈడీ
- జులై 23న రావాలని రానా దగ్గుబాటికి పిలుపు









బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఈడీ పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరు కావాలంటూ వారికి తేదీలను ఖరారు చేసింది. జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది. బెట్టింగ్

తరువాయి 2లో

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

(మొదటిపేజీ తరువాయి)

యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది. నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365 తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదంగా మారింది. వీరి ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు కొంతమంది ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ యాప్‌ల ద్వారా నిర్వాహకులు కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి.

## దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసిన యూనిట్లను విక్రయించడంతోపాటు ఇతరులు కొనుగోలు చేయడమూ నేరమేనని చెప్పారు. భారీ వర్షంలో సైతం భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో స్థానికులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యం, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్: సీఎం

(మొదటిపేజీ తరువాయి)

రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 202530 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు.

* **మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా నూతన పాలసీ**

అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

* **ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం**

ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

## 'కుమురంభీం కన్జర్వేషన్ రిజర్వ్' నిలిపివేత

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటిస్తూ మే 30న అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ అటవీ డివిజన్ల పరిధిలోని 1.49 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని దీని పరిధిలోకి తెచ్చారు. అయితే జీవో 49పై స్థానికుల్లో అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవడంతో మంత్రులు ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. జీఓ 49ని పక్కన పెట్టినందుకు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఆదివాసీ సంఘాల నాయకులు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్‌లు ఉన్నారు. అనంతరం మంత్రి సురేఖ ఓ ప్రకటనలో..సీఎం ఆదేశాల మేరకు జీఓ 49ని అబేయన్స్(నిలుపుదల)లో పెడుతున్నట్లు తెలిపారు.

## ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా స్వయంగా తయారుచేసిన కేకును ఆయన కోసినట్లు పార్టీ నేతలు తెలిపారు. ట్విటర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఖర్గేకు శుభాకాంక్షలు చెబుతూ.. స్వేచ్ఛ, సమానత్వాల కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న యోధుడిగా ఆయన్ను అభివర్ణించింది. అసమాన ధైర్య సాహసాలు, వివేకం, రాజకీయ కుశలతతో ఆయన పార్టీని నడిపిస్తున్నారని పేర్కొంది. ఖర్గే దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో శుభాకాంక్షలు చెప్పారు. ఖర్గే నాయకత్వం, దేశ ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి అందరికీ స్ఫూర్తినిస్తుంటాయని రాహుల్ పేర్కొన్నారు. ప్రియాంకాగాంధీ, తమిళనాడు సీఎం ఎం.కె.స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ సుఖ్కు తదితరులు ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

## కలెక్టర్లు కదలాలి...

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్: జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని... ఉదయం ఏడు గంటలకే ఇంటి నుంచి కదలి, పనిలో నిమగ్నం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు ఎక్కడికి వెళ్లారో, ఏం చేశారో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం కార్యాలయ అధికారులు రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఎరువులకు కొరత లేదని, ప్రతి దుకాణం ముందు నిల్వల బోర్డులు ఏర్పాటు చేయించాలని పేర్కొన్నారు. యూరియాను దారిమళ్లిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంటలకు నీటి కొరత రానీయవద్దని, సీజనల్ వ్యాధులను నివారించాలన్నారు. వాతావరణశాఖ అందించే సూచనల ప్రకారం హైదరాబాద్ మహానగరంలో వర్షాలు పడే ప్రాంతాలకు మూడు గంటల ముందే పోలీస్ కమిషనర్లు చేరుకుని, ట్రాఫిక్ సమస్యలను నివారించాలన్నారు. సోమవారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ''రాష్ట్రంలో వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. జిల్లాల్లోని అన్ని విభాగాల అధికారులను సమాయత్తం చేయాలి. రాజధానిలో వర్షం వస్తే రహదారులపై నీరు నిలిచిపోయి గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ప్రమాదాలూ జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు అన్ని విభాగాలు మరింత సమర్థంగా పనిచేయాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా జీహెచ్‌ఎంసీతోపాటు పోలీస్, ట్రాఫిక్ విభాగాలు, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపకశాఖ, హైడ్రా ఆధ్వర్యంలోని 150 బృందాలు వెంటనే రంగంలోకి దిగాలి. వాననీటిని, చెత్తను తొలగించడంతోపాటు కరెంటు పునరుద్ధరణ, ట్రాఫిక్ నియంత్రణను సమన్వయంతో చేపట్టాలి. భారీ వర్షాలపై మూడు గంటల ముందే సమాచారం వస్తున్నందువల్ల హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు ముందుగానే ఆయా ప్రాంతాల సిబ్బందిని అప్రమత్తం చేయాలి. జిల్లాల్లోనూ వర్షాల సందర్భంగా కలెక్టర్లు, ఎస్పీలు విపత్తు నివారణ చర్యలు చేపట్టాలి. పిడుగులు పడినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. పిడుగుపాటుతో ప్రాణనష్టం సంభవిస్తే వెంటనే రెవెన్యూ, పోలీసుశాఖల ద్వారా పంచనామా, ఎఫ్ఐఆర్‌లు చేయించి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. భారీ వర్షాలతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తి... దోమల బెడదతో డెంగీ, గన్యా, మలేరియా తదితర వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్, క్లోరినేషన్ చేయాలి. పీహెచ్‌సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కచ్చితంగా విధులకు హాజరయ్యేలా చూడాలి. ఎవరైనా అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకోవాలి. పశువైద్యశాలల సిబ్బంది విధులకు గైర్హాజరు కాకుండా నిఘా ఉంచాలి. ఆసుపత్రులు, పశువైద్యశాలలను కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేయాలి. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ అధికారులు ముందుజాగ్రత్తలు తీసుకోవాలి. ఆదివాసీలకు వైద్యసేవలను పరిశీలించాలి. ప్రజలకు ఏ ఆపద వచ్చినా కలెక్టర్లు వెంటనే స్పందించాలి. ప్రతి కలెక్టర్ ఖాతాలో రూ.కోటి అత్యవసర నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేస్తుంది.

**నీటి యాజమాన్యంపై దృష్టి...**

భారీ వర్షాల దృష్ట్యా నీటి యాజమాన్యంపై నీటిపారుదలశాఖ దృష్టి సారించాలి. చెరువులు, కుంటలకు, కాల్వలకు గండ్లు పడకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలి. కృష్ణా బేసిన్ పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కింద నీటి విడుదల మొదలైంది. త్వరలోనే నాగార్జునసాగర్ నీటిని విడుదల చేస్తాం. గోదావరి బేసిన్‌లో నీరు తక్కువగా ఉంది. ఆగస్టులో నీళ్లొస్తాయి. గతేడాది 2.85 కోట్ల టన్నుల మేరకు వరి పండించి దేశంలో మొదటి స్థానంలో నిలిచాం. ఈసారి అదే స్థాయిలో పంటలు పండేలా నీరందించాలి.

**యూరియా పంపిణీని పర్యవేక్షించాలి**

రాష్ట్రంలో వచ్చే నెల పదో తేదీ వరకు అవసరమైన ఎరువుల నిల్వలున్నాయి. ఆగస్టు కోటా కూడా త్వరలోనే రాష్ట్రానికి సరఫరా అవుతుంది. కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారాన్ని చూసి...రైతులు ఎరువుల దుకాణాల వద్దకు పరుగులు తీస్తున్నారు. వారికి వాస్తవాలు తెలియజేయాలి. కలెక్టర్లు రోజువారీగా ఎరువుల పంపిణీని ఆన్‌లైన్‌లో పర్యవేక్షించాలి. ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దుల్లో తనిఖీలు చేయాలి. ఎరువుల పంపిణీపై ఏర్పాటు చేసిన ఫోన్ నంబర్‌ను దుకాణాలు, బస్‌స్టేషన్లలో ప్రదర్శించాలి.

**రేషన్ కార్డుల పంపిణీ**

గతంలో రేషన్‌కార్డులపై ప్రజలకు ఆసక్తి ఉండేది కాదు. సన్న బియ్యం పంపిణీతో డిమాండ్ పెరిగింది. రాష్ట్రంలో 96.95 లక్షల కుటుంబాలకు కార్డులున్నాయి. మరో 7 లక్షల మందికి కొత్త కార్డులు ఇవ్వబోతున్నాం. దీంతో దాదాపు 31 లక్షల మంది అదనంగా లబ్ధి పొందుతారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒకచోట రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మంత్రి పాల్గొనాలి. ప్రతి మండలంలో కలెక్టర్లతో పాటు అదనపు కలెక్టర్లు పాల్గొనాలి. ప్రతి మండలానికి నోడల్ అధికారిని నియమించాలి'' అని సీఎం సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొంగులేటి, కోమటిరెడ్డి, పొన్నం, వివేక్, వాకిటి శ్రీహరి, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒక్కోరోజు ఒక్కోచోట అంచనాలకు మించి పడుతోంది. రెండు నెలలపాటు అన్ని విభాగాల అధికారులు జిల్లాల్లో అందుబాటులో ఉండాలి. వాతావరణశాఖ అందించే వర్ష సూచనలను వెంటనే అన్ని గ్రామాలకు చేరవేసి.. రైతులను, ప్రజలను అప్రమత్తం చేసే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలి. ప్రతి ఎరువుల దుకాణం వద్ద ఇద్దరు పోలీసులు, ఒక రెవెన్యూ ఉద్యోగిని నియమించి... పంపిణీ సజావుగా జరిగేలా చూడాలి. యూరియాను పంటల కోసమే కాకుండా 2030 శాతాన్ని ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని కేంద్ర మంత్రి నడ్డా చెప్పారు. ఎవరైనా వ్యవసాయేతర, వ్యాపార అవసరాలకు యూరియాను దారిమళ్లిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలి. తుంగతుర్తిలో లాంఛనంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కార్డులను పంపిణీ చేయాలి. ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు కార్డుల పంపిణీ కార్యక్రమాలకు హాజరు కావాలి.

## 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడారు. ''రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న కాంగ్రెస్ డిమాండ్ హాస్యాస్పదం. 9వ షెడ్యూల్‌లో చేర్చే ఏ అంశమైనా న్యాయసమీక్షకు లోబడే ఉంటుందని 1973లో కేశవానంద భారతి కేసులో, 2007లో ఐఆర్ కోయెల్హో వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. తమిళనాడు రిజర్వేషన్ల అంశం ఇప్పటికీ కోర్టు ముందుంది. ఈ విషయం తెలిసీ 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేయడం ఓబీసీ సమాజాన్ని తప్పుదారి పట్టించడమే. ప్రభుత్వ ప్రకటన వెనుక ఎన్నికలు నిర్వహించకూడదన్న కుట్ర దాగుంది. మధ్యప్రదేశ్‌లో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని, జనాభాను బట్టి 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదే తరహాలో అమలు చేయాలి. బీసీఈ కింద ముస్లింలకు విద్య, ఉద్యోగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను రాజకీయాలకు విస్తరింపజేస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తాం'' అని రామచందర్‌రావు స్పష్టంచేశారు. బండి సంజయ్, ఈటల మధ్య నెలకొన్న విభేదాలను కుటుంబ అంతర్గత సమస్యగా కొట్టిపారేశారు. రేవంత్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కవిత కేటీఆర్ ఇలా అన్ని పార్టీల్లోనూ సమస్యలున్నాయని చెప్పారు. ఎవరు క్రమశిక్షణ తప్పినా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు.

## మన ఆయుధాల వైపు ప్రపంచం చూపు: మోదీ



దిల్లీ: ఆపరేషన్ సిందూర్‌తో మన సైనికుల సత్తాను చూశామని, మన దేశంలో తయారైన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కనిపిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. సోమవారం పార్లమెంటు సమావేశాలకు ముందు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్‌లో వందశాతం లక్ష్యాలు సాధించామని, కచ్చితత్వంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని చెప్పారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయోత్సవంగా పార్లమెంటు సమావేశాలను నిర్వహించుకోవాలన్నారు. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర విజయవంతం కావడం స్ఫూర్తిదాయకమన్నారు.

* **సజావుగా నడిచేలా సహకరించండి: స్పీకర్**

సభ సజావుగా జరగడానికి, నిర్మాణాత్మక చర్చలకు సహకరించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. పార్లమెంటును ప్రజాస్వామ్య పవిత్ర దేవాలయంగా అభివర్ణించారు. సభ పనితీరు చట్టసభ సభ్యుల మధ్య సహకారం, నిర్మాణాత్మక చర్చలపై ఆధారపడి ఉంటుందని నొక్కి చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు.

**రాజకీయ ఉద్రిక్తతలు సడలించుకోవాలి**

రాజ్యసభలో ఛైర్మన్ ధన్‌ఖడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే రాజకీయ వైరం, ఉద్రిక్తతలు నిరంతరం ఉండటం తగదని చెప్పారు. బహిరంగంగా ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని పార్టీలను కోరారు. ఘర్షణకు అతీతమైన చర్చలు జరపాలని, దేశ పురోగతికి నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ సుహృద్భావంతో మెలగాలని, తగని భాషను వాడవద్దని కోరారు. మనలో మనం కొట్లాడుకుంటే అది శత్రువును బలపరుస్తుందని చెప్పారు.

## 30న జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 ప్రయోగం

* **కక్ష్యలోకి ఇస్రో, నాసా ఉమ్మడి ఉపగ్రహం నిసార్**

శ్రీహరికోట : ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నాసా, ఇస్రో సింథటిక్ ఎపర్చర్ రాడార్(నిసార్)ను జీఎస్ఎల్‌వీఎఫ్16 వాహకనౌక ద్వారా తిరుపతి జిల్లాలోని షార్(శ్రీహరికోట) నుంచి ఈ నెల 30న సాయంత్రం 5.40 గంటలకు ప్రయోగించనున్నట్లు ఇస్రో పేర్కొంది. ఈ క్రమంలో షార్‌లోని శాటిలైట్ ప్రిపరేషన్ బిల్డింగ్ నుంచి నిసార్ ఉపగ్రహాన్ని రెండో ప్రయోగ వేదిక సమీపంలోని వాహన అనుసంధాన భవనం(వ్యాబ్)కు తరలించారు. అక్కడ జీఎస్ఎల్‌వీ శిఖర భాగాన అనుసంధానం చేయనున్నారు. ప్రత్యేకమైన



భూపరిశీలన ఉపగ్రహమైన నిసార్ బరువు 2,392 కిలోలు. ఇది డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ ఎపర్చర్ రాడార్(నాసా ఎల్‌బ్యాండ్, ఇస్రో ఎస్‌బ్యాండ్)తో భూమిని పరిశీలించనుంది. ఈ ఉపగ్రహం భూగోళం మొత్తాన్ని అన్ని వాతావరణ పరిస్థితుల్లో(పగలు, రాత్రి) స్కాన్ చేసి, 12 రోజుల వ్యవధిలో డేటాను అందించనుంది.

# జూలై 23న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

*** వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతు ఇల్లందు పట్టణ కేంద్రంలో ఏలూరి లక్ష్మీనారాయణ భవనం నిర్వహించారు. ఈ సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యుడు బి.కిషన్. పి డి ఎస్ యు ఇల్లందు పట్టణ కోశాధికారి గంగాధరి గణేష్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఈ.రాజేష్. పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు శ్యామ్ పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ 8600 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని, గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంట శాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు




అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. అమ్మాయిలు,అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు, మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలు నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు,కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధా వులు సహకరించి విజయవంతం చేయాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి డి ఎస్ యు రాజోలు మహేష్, నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్. పి డి ఎస్ యు బి.భార్గవ్, ఏఐఎస్ఎఫ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లో జామాయిల్ తోట వద్ద స్థానిక సిపిఎం నాయకుడైన కేసు పాక శ్రీను కు చెందిన 15 మేకలు పిడుగుపాటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా ప్రతినిధిని బృందం సంఘటన స్థలానికి వెళ్లి మేకలు మరణించిన స్థలానికి పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసు పాక శ్రీనివాస్ కుటుంబానికి ఆధారంగా నిలిచిన మేకల అకాల మరణం పట్ల తీవ్ర దిబ్బంతిని వ్యక్తం చేశారు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు వెంటనే ప్రభుత్వం స్పందించి పిడుగుపాటు తో మరణించడం వల్ల శ్రీను కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్రే చెల్లించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రకృతి వైపరీత్యాలు నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు సహజంగా చోటు చేసుకుంటారని ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే ఈ విషయాన్ని పరిశీలన చేసి శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల శ్రీనివాస్ లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ వీర్ల రమేష్ , సిపిఎం సుజాతనగర్ మండల నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓ స్వార్థపరుడు!

- **కుటుంబ సభ్యులకు పదవులు -ఉద్యమకారులకు మొండి చేయి**
- **ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుపై కాంగ్రెస్ నేత బొంగునూరి కిషోర్ రెడ్డి ఫైర్**
- **ముఖ్యమంత్రి పై ఎమ్మెల్యే వ్యాఖ్యలు అర్ధరహితం**
- **మైనంపల్లిని విమర్శిస్తే ప్రజా వ్యతిరేకత తప్పదని వెల్లడి!**



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్: తెలంగాణ ఉద్యమం పేరుతో దుండిగల్ మున్సిపాలిటీలో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు తమ్ముడికి, మరదలికి పదవులు తెచ్చుకున్నాడని ఉద్యమకారులను మాత్రం గాలి కోదిలేశాడని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నేత బొంగునూరి కిషోర్ రెడ్డి ధ్వజం ఎత్తాడు.సోమవారం డి. పోచంపల్లి లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావులపై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి జీర్ణించుకోలేకే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ ఓ ద్రగ్గిష్టు, శాడిష్టు అని అతనితో చర్చించే అవసరం రేవంత్ రెడ్డి కి లేదన్నాడు.విలువల గురించి మాట్లాడే ఎమ్మెల్యే కే. పి వివేకానంద దిగజారి మాట్లాడడం లేదా అని ప్రశ్నించాడు.ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మధ్య ఎన్నికల సమయంలో గొడవలు వస్తే ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిచ్చింది మైనంపల్లి కాదా అని గుర్తు చేసాడు.పది సంవత్సరాలు ఆయనతొ వున్నారు ఆయన ఏంటో మీకు తెలువదా అని ఇక్కడి కార్పొరేటర్ లకు, కౌన్సిలర్ లకు మైనంపల్లి మంచితనం తెలుసన్నాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్,మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ అక్బర్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సాదు యాదవ్, కృష్ణ, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో నేషనల్ స్టార్ ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న కాశీ హుస్సేన్

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం కి చెందిన మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు ప్రముఖ కుంగ్ ఫూ కరాటే మాస్టర్ పెదపాటి కాశీ హుస్సేన్ (మార్షల్ ఆర్ట్స్ లో)"నేషనల్ స్టార్ ఎక్స్ లెన్సీ అవార్డు"ను అందుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ లో గత 35 సంవత్సరాల నుండి కుంగ్ ఫు కరాటే విద్యార్థిగా, క్రీడాకారుడిగా, అనేక రాష్ట్ర జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అనేక పతకాలు, బహుమతులు, వివిధ అవార్డులు గెలుపొంది, శిక్షకుడిగా, ఇప్పటివరకు సుమారుగా 5000 మందికి ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి ఇంకా అనేక మందికి శిక్షణ ఇస్తూనే ఉన్నారు ప్రత్యేకంగా బాలికలకు ఆత్మ రక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు జిల్లా ,రాష్ట్ర ,జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్ లో అనేక పదవులను నిర్వహించి 35 సంవత్సరాలు నుండి మార్షల్ ఆర్ట్స్ లో కొనసాగుతూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోని ,దేశంలోని వివిధ దేశాలకు చెందిన అనేకమంది మాస్టర్ల అభినందనలు పొందుతూ మార్షల్ ఆర్ట్స్ లో యువతీ యువకులకు మాస్టర్లకు ఆదర్శంగా నిలిచిన కాశీ హుస్సేన్ ,మార్షల్స్ ఆర్ట్స్ లో సేవలను గుర్తించిన వై.ఎం.కె మార్షల్ ఆర్ట్స్ అకాడమీ దేశంలో ప్రతిభావంతులైన విశిష్ట సేవలు అందించిన 50 మంది మాస్టర్లను ఎంపిక చేయగా అందులో కాశీ హుస్సేన్ కు స్థానం దక్కడం విశేషం,ఆదివారం విజయవాడలో జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో సినీ నటుడు భానుచందర్ చేతుల మీదుగా "నేషనల్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డు"ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం



శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్స్ నాగ సీతారాములు, ఎస్. కే షాబీర్ పాషా , అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి , చైర్మన్ కే .మహిధర్, ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్రప్రసాద్ ఉపాధ్యక్షులు వై .వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫూ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ , వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కె .శ్రీనివాస్ పలు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ సీనియర్ క్రీడాకారులు పలువురు మాస్టర్లు కాశీ హుస్సేన్ ను అభినందించారు.

## వర్షాల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలి

*** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, (ప్రజాస్ఫూర్తి) : వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉంటూ అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువ నమోదైనా, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉంటూ, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలన్నారు.గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని,కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలి 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని, స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్న వారి చర్యలు తీసుకోవాలన్నారు. కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆందోళన అవసరం లేదని తెలిపారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని, గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని, సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని, రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో ఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సిపిఒ శేఖర్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

*** ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగ అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. బోనాల పర్వదిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీ, శివమ్మా కాలనీ, ఇంద్రహిల్స్ లో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల పర్వదినం సందర్భంగా డివిజన్ లోని అన్ని అమ్మవారి ఆలయాలలో కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకోవడం జరిగిందని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ ఏర్పాటు చేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామదేవత ఎల్లమ్మ ఆలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ బోర్ వెల్ ఏర్పాటు చేయించారు. ఆలయం వద్ద నీటి వసతి లేక భక్తులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో బిజెపి గ్రామ శాఖ గౌడ సంఘ సభ్యులతో కలిసి కేంద్ర మంత్రికి వినతి అందజేశారు. వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ బోర్ వేయించారు. అడిగిన వెంటనే బోర్ వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్కు, సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్లకు బిజెపి గ్రామ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, మండల కోశాధికారి జిల్లెల మల్లేశం, కోల కృష్ణగౌడ్, మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చీకోటి మహేష్, పోతుగల్ శక్తి కేంద్రం ఇన్చార్జ్ వరి వెంకటేష్, మండల కార్యదర్శి నాంపెల్లి కనుకయ్య, నర్ర ప్రశాంత్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వెంకటేష్, బిక్షపతి, రాజు, గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**కొత్తగూడెంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠినంగా స్పందిస్తున్నారు. ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి "డ్రంక్ అండ్ డ్రైవ్" స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా అనుమానితులను బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించి, మద్యం సేవించినట్లు నిర్ధారణ అయిన వారిని స్థానంలోనే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, వాహనం ఎక్కేముందు ఒక్క క్షణం మీ కుటుంబాన్ని గుర్తు చేసుకోండి. మీ భార్య, పిల్లలు ఇంట్లో మీ కోసం ఎదురుచూస్తున్నారు. మీరు క్షేమంగా తిరిగి రావాలని ఆశపడుతున్నారు. మద్యం మత్తులో ఓ తప్పు చేస్తే, వారి జీవితాలు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది" అని తెలిపారు.అతిగా మద్యం సేవించి వాహనం నడిపే నిర్లక్ష్యం వల్ల అనేకమంది బలవుతున్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.



# రెండవ వార్డులో, తాత్కాలిక ఇనుప బ్రిడ్జి వంతెన పనుల పరిశీలన

*** అసంపూర్తిగా, నాసిరకంగా, నిర్మాణమైన,నిరుపయోగంగా ఉన్నవైకుంఠధామను పరిశీలన..**

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని, 2 వార్డు లో, సోమవారం కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో, కాళీమాత గుడి వెనక స్మశాన వాటికకు వెళ్ళు తాత్కాల్ ఇనుప బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న వైకుంఠధామనీ కూడా పరిశీలించగా... వైకుంఠధామం నిర్మాణం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.30 లక్షలు, మున్సిపల్ శాఖ ద్వారా కేటాయించడం జరిగినది,వైకుంఠధామం నిర్మాణం కోసం ప్రభుత్వం 30లక్షల రూపాయలు నిధులను కేటాయించగా,పనులన్నీ చేయకపోగా, జరిగిన పనులను కూడా అసంపూర్తిగా నిర్మాణం కావడం, అవి కూడా నాణ్యత లేకుండా నిర్మించడం, కాంట్రాక్టర్ తో, స్థానిక తాజా మాజీ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి అట్టి కాంట్రాక్టర్ తో కుమ్మకై, నిధులు మొత్తాన్ని స్వాహా చేయడం జరిగింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు దొడ్డ డానియల్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 30 లక్షల రూపాయలు వైకుంఠం దామాని కేటాయించగా, వైకుంఠధామ పనులు పూర్తి కాకపోగా, పూర్తయిన పనులు కూడా అవినీతి మయంలో, స్థానిక కాంట్రాక్టర్ తో కుమ్మక్కై, తాజా మాజీ వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి కుమ్మక్కై నాణ్యత లేకుండా నిర్మించడం జరిగిందని, రూ.30 లక్షలలో సగం డబ్బులను స్వాహా చేసిన విషయాలపై, తక్షణమే జిల్లా కలెక్టర్ , ఇల్లందు మున్సిపల్ ప్రత్యేక అధికారి , ఇల్లందు మున్సిపల్ కమిషనర్ ఇరువురు స్పందించి, తగు విచారణ జరిపించాలని, తక్షణమే వైకుంఠధామమును ప్రజలకు ఉపయోగపడే విధంగా తగు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని ఇల్లందు మున్సిపల్ ప్రత్యేక అధికారి ని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ ని కోరుతున్నాము. అనంతరం వారు మాట్లాడుతూ రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ కమిటీ అభ్యర్ధన మేరకు, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ వారి అభ్యర్ధన మేరకు, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సింగరేణి అధికారులతో మాట్లాడి, వైకుంఠధామం కి వెళ్ళు



ఇనుప బ్రిడ్జి వంతెనను మంజూరు చేయించడం జరిగినది, ఇక్కడ నూతన బ్రిడ్జి నిర్మించాలని గత బిఆర్ఎస్ పార్టీ హయాం నుండి మొన్నటి వరకు స్థానిక తాజా మాజీ వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, ఎన్నో పత్రికల స్టేట్మెంట్లు ఇస్తూ పబ్బం కడుక్కోవడం జరుగుతున్నది, గత ప్రభుత్వంలో నిధులు వచ్చాయి, గత మాజీ ఎమ్మెల్యే బానోత హరిప్రియ నాయక్ ఎస్టిమేషన్ సి పైకి పంపించాము ఇక అయిపోయినది, అని మరో పత్రికా ప్రకటనలు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బ్రిడ్జి మంజూరు చేశారని మరో ప్రకటన, మొన్న బీఆర్ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర 30 లక్షల రూపాయలు మంజూరు చేశారని మరో ప్రకటన, ఇలా ప్రకటనలతోనే కాలమెల బుచ్చి, రెండో వార్డు ప్రజలను పక్కదో పట్టించడమే ఆమె లక్షణ పెట్టుకొని, పత్రికా స్టేట్మెంట్లకు, ఫేస్బుక్ స్టేట్మెంట్లకు, ఇల్లందుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లతో, కాంగ్రెస్ పార్టీ మంత్రివర్యులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, ఫోటోలకు ఫోజుఇచ్చుకుంటూ, పత్రిక స్టేట్మెంట్ ఇచ్చుకుంటూ, వార్డులో జరుగుతున్న ప్రతి అభివృద్ధి నేనే అని, తప్పుడు మాట చెప్తూ పప్పం గడపడం కటకం పద్మావతి కి సర్వసాధారమైనది. ఇల్లందు పట్టణంలో, రెండో వార్డులో ఏ అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకే జరుగుతుందని, తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీపై నిత్యం నిందలు వేస్తూ, జరుపుకుంటూ నేతలకు హెచ్చరిస్తూ, భారీ వర్షాలు వస్తున్న సందర్భంగా, తాత్కాలిక ఇనప బ్రిడ్జి నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తిచేయాలనీ ఇల్లందు పురపాలక సంఘం ప్రత్యేక అధికారి ని , ఇల్లందు మున్సిపల్ కమిషనర్ ని ఇక ప్రకటన ద్వారా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎండి యాకూబ్, వార్డు కమిటీ అధ్యక్షులు ఎస్కే సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్తారపు మల్లేశ్వరి, సాతల యాదగిరి, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, నేలమర్రి నాగరాజు, మల్లిపెద్ది కమలాకర్, చేకూరి సత్యనారాయణ, తుపాకుల సైదులు, దామోదర్, ఓకే శ్రీను, కొండపల్లి సంపత్, ప్రకాష్, సయ్యద్ చాంద్ పాషా, మేకల రమేష్, మహమ్మద్ .అప్రో జు, తదితరులు పాల్గొన్నారు,

## షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటులో గుమ్మడి ఆంజనేయులు కృషి మరువలేనిది

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : సూరారం డివిజన్ టిఎస్ఐఎసి కాలనీలో నిర్వహించిన "గుమ్మడి ఆంజనేయులు దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై గుమ్మడి ఆంజనేయులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన గుమ్మడి ఆంజనేయులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటులో గుమ్మడి ఆంజనేయులు కృషిని గుర్తు చేసుకున్నారు. అతిపెద్ద పారిశ్రామికవాడైన జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నాడు కార్మికుల ఆకలిని తీర్చిన వ్యక్తి గుమ్మడి ఆంజనేయులు అని, షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి, సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బట్ట కృష్ణ, బొడ్డు వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ జనరల్ సెక్రటరీ సిద్దిక్, నాయకులు చెక్క సురేష్, బర్ల శీను, సాయి బాబా, పలువురు నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వాములు కావాలి

*** బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వాములు కావాలని బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ 2 నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉషోదయ కాలనీ ఫేస్ 2 కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధిలో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు వారధులుగా ఉండి కాలనీ అభివృద్ధికై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సమ్మయ్య యాదవ్, చిన్నా చౌదరి, తారా సింగ్, శివ నాయక్, ప్రసాద్, జునైద్, అధ్యక్షులు పి. పీరా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మాధవ రావు, జీవన్ బాబు, వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, సంయుక్త కార్యదర్శి వినోద్ కుమార్, శ్రీనివాస్ రావు, కార్యనిర్వహక కార్యదర్శి కామేశ్వర రావు, కళ్యాణ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమాలను జోడెడ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారని, అది చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో, బయట అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో మట్ట రాజేశ్వర్ రెడ్డి మహిళలల సాధికారత, వారి అభివృద్దే లక్ష్యంగా పుట్టిన గడ్డపై మమకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. వారు వారి మిత్రులతో కలిసి వ్యవసాయ రంగంలో కావచ్చు... ఇంకా ఇతర సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, మహిళలు కుట్టు మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కూడా మహిళా ఆర్థికంగా వృద్ధి చెందితే ఇల్లు వృద్ధి చెందుతుందని, అలాగే గ్రామం వృద్ధి చెందుతుందనే నానుడితో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, వడ్డీ లేని రుణాలను అందించిందని, అలాగే మహిళలకు పెట్రోల్ బంకులు, రైస్ మిల్లను కూడా ఇస్తుందని, త్వరలోనే ముస్తాబాద్ మండల కేంద్రంలో మహిళా సంఘాలకు ఒక రైస్ మిల్‌ను కూడా ఇస్తున్నామని అన్నారు. కలెక్టర్ మహిళలకు ఈ జిల్లాలో అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను అప్పగిస్తే కొందరు అది చూసి ఓర్వలేక అవహేళన చేశారని, కానీ మహిళా మణులు అవేమీ పట్టించుకోకుండా ఆఖరి గింజ వరకు ఏ ఆటంకం లేకుండా వడ్ల కొనుగోలు పూర్తి చేసి సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోనే అందరూ మెచ్చుకునేలా చేశారని అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని అసమర్ధ పాలన సాగించిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే రేషన్ కార్డుల అప్లికేషన్‌ను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తూ దాదాపు 5 లక్షల పైచిలుకు రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. మహిళలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడ్డారని, వీధి కుక్కలు ఎన్ని మొరిగిన ప్రజా ప్రభుత్వాన్ని మరో 10 ఏళ్ల పాటు ఆశీర్వదించే బాధ్యత మా ఆడబిడ్డలు తీసుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి, నర్సింలు, టెక్స్టైల్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే సమాచారం అందించండి

*** ఇల్లందు డిఎస్పీ చంద్రభాను**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 పిట్ ఏరియా తిలక్ నగర్ , విజయలక్ష్మి నగర్ లలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కాలానీలలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి సోదాలలో సరిగ్గా పత్రాలు లేని 15 ఆటోలు,52 బైకులను సీజ్ చేసి జరిమానాను విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్థాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ సూచనలు మేరకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 80 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్‌తో అభివృద్ధిలో ముందడుగు

*** బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఆమోదానికి చట్ట సవరణ బిసి అభివృద్ధికి ముందడుగని బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఆమోదానికి చట్టసవరణ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషి చేసిన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిని సోమవారం బిసిటిఎ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఈ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామమని అన్నారు. బిసిలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే రిజర్వేషన్ అనేది అత్యవసరమని తెలిపారు. బిసిలు రాజ్యాధికారం పొందితేనే తప్ప వారు ఆర్థికంగా అభివృద్ధి సాధించలేరని తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండారు మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటకాల సుధాకర్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంజా గౌడ్, కె.శేఖర్, జాతీయ బిసి యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈదుగురాళ్ల సురేష్ గౌడ్ తదితరులున్నారు.

## ఆపదలో.. ప్రభుత్వం అండ

*** రూ.2.50లక్షల విలువైన ఎల్ఓసి అందజేత**

*** ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: అన్ని వర్గాల ప్రజలకు ఆపద సమయంలో.. ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని చౌటుప్పల్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం క్యాంప్ కార్యాలయంలో సొప్పరి యాదయ్యకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.2.50లక్షల విలువైన ఎల్ఓసి చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందన్నారు. అనారోగ్యాల బారిన పడిన ప్రజలకు వైద్యం కోసం సహకారమందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బక్క శ్రీనాథ్, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, వీరమళ్ళ సత్తయ్య, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, పాలకూర్ల సాయికిషోర్ గౌడ్ తదితరులున్నారు.

## ఘనంగా బోనాల వేడుకలు



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : కుత్బుల్లాపూర్ డివి జన్ సుదర్శన్ రెడ్డి నగర్ లోని విరూపాక్ష, పోచమ్మ దేవా లయంలో నిర్వ హించిన భోనాల వేడుకలకు బిఆర్ఎ స్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విరూపాక్ష స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రణవ్ గౌడ్, బల్విన్, సుదర్శన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.బాబు గౌడ్, సభ్యులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, శోభన్, నాయకులు సురేందర్ రెడ్డి, రాజు, కుంట వేణు, నల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై చలో సెక్రటేరియట్ ను జయప్రదం చేయాలి

* **యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షు,కార్యదర్శులు ఎం చంద్రకాంత్, బ్యాగరి వెంకటేష్ లు**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కారానికై ఈ నెల 23న చలో సెక్రటేరియట్ ను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షు,కార్యదర్శులు ఎం చంద్రకాంత్, బ్యాగరి వెంకటేష్ లు అన్నారు. సోమవారం షాపూర్ నగరలో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో సెక్రటేరియట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షు,కార్యదర్శులు ఎం చంద్రకాంత్, బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను పరిష్కారానికై ఈ నెల 23న చలో సెక్రటేరియట్ ను నిర్వహిస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు ఇవ్వాల్సినఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామన్నారు. గత ప్రభుత్వం విద్యార్థి,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదలు లేకుండా చూస్తామని చెప్పి ,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16 నెలలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ, ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేయడానికి పూనుకుంటుందనీ అన్నారు .ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో




అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తున్న ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోవైపు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకు వస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలను పిలుస్తున్నాయని అన్నారు. కనీసం నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు లేకుండా రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్థమని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ఇతర బకాయిలు,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలన్నారు. జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ, యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి, శివ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

* **గత నెలలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్**
* **2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానందన్**
* **2016 వరకు అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్**



కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. గత నెలలో గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 101 సంవత్సరాలు.అచ్యుతానందన్ 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎం వ్యవస్థాపకుల్లో అచ్యుతానందన్ ఒకరు. 1967 నుంచి 2016 వరకు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు. అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పూజలో జన్మించారు. వెనుకబడిన నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. వివిధ ఫ్యాక్టరీల్లో పని చేస్తూ కార్మిక ఉద్యమంలోకి అడుగు పెట్టారు. స్వాతంత్ర్యానికి ముందు ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

# బంగ్లాదేశ్ విమాన ప్రమాదంలో 19కి పెరిగిన మృతుల సంఖ్య...

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో ఉన్న మైల్‌స్టోన్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రాంగణంలో సోమవారం ఓ యుద్ధ విమానం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మృతుల్లో 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ ఉన్నారు. ఈ మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో, గాయపడిన వారి సంఖ్య ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయిన విమానం ఎఫ్7బీజీఐ రకానికి చెందినది. ఇది చైనా జె7 యుద్ధ విమానానికి అధునాతన వెర్షన్. బంగ్లాదేశ్ వాయుసేన వద్ద ఉన్న 16 విమానాల్లో ఇది ఒకటి. స్థానిక నివేదికల ప్రకారం, ఎఫ్7బీజీఐ విమానం



సాధారణ శిక్షణ విధుల్లో ఉండగా ఈ ప్రమాదం జరిగింది. టీవీ ఫుటేజ్, ఆన్‌లైన్‌లో షేర్ చేయబడిన వీడియోలలో ప్రమాద స్థలం వద్ద మంటలు, పొగ దట్టంగా వెలువడుతూ కనిపించాయి. అత్యవసర సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఓ వీడియోలో శిథిలాల కింద కూరుకుపోయిన విమాన ఇంజిన్ దృశ్యం భీతావహంగా ఉంది. దూరం నుంచి తీసిన మరో వీడియోలో మండుతున్న శిథిలాల వద్దకు ప్రజలు గుమిగూడటం, ఒక అంతస్తు పాఠశాల భవనం మంటల్లో కాలిపోవడం కనిపించింది మరో వీడియోలో, గాయపడిన ఓ వ్యక్తి మసి, శిథిలాల మధ్య నుంచి చిరిగిన దుస్తులతో అక్కడి నుండి దూరంగా వెళుతూ కనిపించాడు.

# చెన్నై అపోలో ఆసుపత్రిలో చేరిన సీఎం స్టాలిన్

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఈ ఉదయం ఆయన మార్నింగ్ వాక్ చేస్తుండగా... ఆయనకు కళ్లు తిరిగినట్లు అనిపించింది. దీంతో, ఆయనను హుటాహుటిన చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. స్టాలిన్ ను ఆసుపత్రిలో చేర్పించే సమయంలో ఆయన కుమారుడు, డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయనిధి కూడా ఆయన వెంట ఉన్నారు. మరోవైపు, స్టాలిన్ అస్వస్థతకు గురయ్యారనే వార్తతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా, అపోలో మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్



డాక్టర్ అనిల్ స్పందిస్తూ... ఆరోగ్యపరంగా స్టాలిన్ కు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఆయన లక్షణాలను పరిశీలించామని, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామని వెల్లడించారు.

# సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

* **నేడు ప్రారంభమైన పార్లమెంటు వర్షా కాల సమావేశాలు**
* **ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారన్న రాహుల్**
* **ఎన్డీయే ప్రభుత్వం వారికి అనుకూలమైన విధానాలను సృష్టించుకుంటోందని మండిపాటు**

కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష



పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు.

# ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

సూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) భూముల అక్రమ కేటాయింపుల కేసులో దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈకేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భూముల అక్రమ కేటాయింపుల వ్యవహారంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్ లకు జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేసిందని ఈడీ గుర్తుచేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలిస్తూ.. ఈ వ్యవహారంలో ఈడీ రాజకీయ పోరాటం చేస్తోందని సుప్రీం ధర్మాసనం విమర్శించింది. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగం



కిందకే వస్తుందని వ్యాఖ్యానించింది. పిటిషన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని స్పష్టం చేసింది. ఈడీని రాజకీయ పోరాటాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారంటూ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈకేసు విచారణకు స్వీకరించడంపై సీజేఐ బెంచ్ అయిష్టత వ్యక్తం చేసింది.

# హైకోర్టు జడ్జిని 'వర్మ' అంటున్నారు ఆయన మీ స్నేహితుడా?..

## లాయర్ పై సీజేఐ సీరియస్

ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారంతో అభిశంసన ముప్పు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో సుప్రీంకోర్టు సీరియస్ గా స్పందించింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన పిటిషన్ ను తోసిపుచ్చింది. ఈ పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలని దరఖాస్తుదారుడి తరఫు న్యాయవాది చేసిన వినతిని తోసిపుచ్చింది. ఈ సందర్భంగా జస్టిస్ యశ్వంత్ వర్మను 'వర్మ' అంటూ సంబోధించిన లాయర్ పై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'జస్టిస్ యశ్వంత్ వర్మను, వర్మ




అని సంబోధిస్తున్నారు.. ఆయన మీ స్నేహితుడా' అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. జస్టిస్ వర్మ ఇప్పటికీ న్యాయమూర్తేనని గుర్తుచేశారు. ఓ హైకోర్టు న్యాయమూర్తిని ఎలా సంబోధించాలో తెలియదా అంటూ సీరియస్ అయ్యారు. దీంతో న్యాయవాది మాథ్యూస్ నెడుంపర స్పందిస్తూ.. జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఈ ఆరోపణల కారణంగా న్యాయమూర్తి స్థానానికి ఆయన సరితూగరని అన్నారు. ఈ వివరణతో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మరింత సీరియస్ గా స్పందించారు. తమకు న్యాయ సూత్రాలు బోధించే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు.

# ముంబై సబర్బన్ రైళ్లలో పేలుళ్ల కేసు.. 12 మందిని నిర్దోషులుగా ప్రకటించిన బాంబే హైకోర్టు

2006 జులై 11న ముంబైలోని సబర్బన్ రైళ్లలో జరిగిన బాంబు పేలుళ్ల కేసులో 12 మంది నిందితులను బాంబే హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ఏడు రైళ్లలో దాడులు జరగ్గా మొత్తం 188 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 800 మందికిపైగా గాయపడ్డారు. 2015లో స్పెషల్ కోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ ఎస్.ఎస్. షిండే, జస్టిస్ మనీశ్ పిటాలేలతో కూడిన డివిజన్ బెంచ్ రద్దు చేస్తూ నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. కాగా, ప్రత్యేక కోర్టు ఈ 12 మంది నిందితులను దోషులుగా ప్రకటించి వారిలో ఏడుగురికి మరణశిక్ష, ఐదుగురికి జీవిత ఖైదు విధించడం గమనార్హం. ప్రాసిక్యూషన్ ప్రకారం.. పాకిస్థాన్ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం లష్కరే తోయిబా (ఎల్ఈటీ), స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి) సభ్యులు ఈ దాడులను ప్లాన్ చేసి అమలు చేశారు. నిందితులపై చేసిన ఆరోపణలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలం కావడం, సాక్ష్యాలు లేకపోవడం, దర్యాప్తులో లోపాలను గుర్తించిన న్యాయస్థానం.. నిందితులకు, ఈ దాడులకు సంబంధం లేదని పేర్కొంది. వారిని విడుదల చేయాలని ఆదేశించింది. ముంబై సబర్బన్ రైలు నెట్‌వర్క్‌లోని ఖార్ రోడ్, బాంద్రా, జోగేశ్వరి, బోరివలి, మాతుంగా, మీరా రోడ్, మహిమ్ జంక్షన్ స్టేషన్లలో ఆ రోజు సాయంత్రం 6:24 నుంచి 6:35 గంటల మధ్య జరిగాయి.



పేలుళ్లు రైళ్లలోని ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లలో సంభవించాయి. రద్దీ సమయంలో పేలుళ్లు జరగడంతో ప్రాణనష్టం భారీగా సంభవించింది. కాగా, నిర్దోషులుగా విడుదల కానున్న నిందితులు దాదాపు రెండు దశాబ్దాలుగా జైలు జీవితం గడిపారు. తాజాగా బాంబే హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు వారి కుటుంబాలకు భారీ ఊరటనిచ్చింది.

# ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా

పార్లమెంటు వర్షాకాల సమావేశాల వేళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. వైద్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ధన్‌ఖడ్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. 2022 ఆగస్టులో ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. "ఆరోగ్య సంరక్షణతోపాటు వైద్యుల సలహాలను పాటించేందుకు వీలుగా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నాను. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. నా పదవీ కాలంలో మద్దతుగా నిలిచిన రాష్ట్రపతి, ప్రధాని, పార్లమెంటు సభ్యులందరికీ కృతజ్ఞతలు. వారి నుంచి లభించిన అమూల్యమైన సహకారం, ఆప్యాయతలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

# రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు కానీ, రాహుల్ అపాయింట్‌మెంట్ దక్కలేదు

* ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు ఎప్పుడు సమయం కోరినా ఇచ్చారన్న ఎన్ రామచందర్ రావు
* సొంత పార్టీ సీఎంకు రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదని నిలదీత
* బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్న తెలంగాణ బీజేపీ అధినేత

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 46 సార్లు ఢిల్లీకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ లభించలేదని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను మాత్రం కలిశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ప్రధాని, కేంద్ర మంత్రులు ఆయన ఎప్పుడు కోరినా సమయం ఇచ్చారని గుర్తు చేశారు. కానీ సొంత పార్టీ ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం కేంద్రం బాధ్యత అని చెబుతున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ ఎలా తీసుకువచ్చారని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. అసాధ్యమని తెలిసినప్పటికీ బిల్లు తీసుకురావడం సరికాదని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిల్లు



తీసుకువచ్చారని ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీపై నిందలు వేస్తే సహించేది లేదని అన్నారు. ముస్లింలకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు కూడా అనుమతించదని రామచందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ఎలా నడపాలనే విషయమై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు తాను ఢిల్లీ వచ్చానని ఆయన వెల్లడించారు.

## లిక్కర్ మాఫియాకు తలొగ్గారు
### రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

* కులవృత్తులను భూస్థాపితం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
* కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్న శ్రీనివాస్ గౌడ్
* కుల వృత్తుల బాగోగులపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్న బీఆర్ఎస్ నేత

కులవృత్తులను భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్తీ పేరిట పూర్తిగా గీత వృత్తిని రూపుమాపేయాలని దురాలోచన చేస్తోందని బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గౌడ సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు త్వరలో కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. కుల వృత్తుల బాగోగులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆయన ఆరోపించారు.



మొదట ఔటర్ రింగు రోడ్డు లోపల, ఆ తర్వాత ఔటర్ రింగు రోడ్డు బయట కల్లును నిషేధించాలని భావిస్తున్నట్లు అర్థమవుతోందని అన్నారు. కల్లు కాంపౌండుపై నిషేధం విధిస్తే లక్షలాది మంది రోడ్ల మీద పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లును బంద్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లిక్కర్ కంపెనీలు, డిస్టిలరీలు అన్నీ ఒకరిద్దరు చేతుల్లోనే నడుస్తున్నాయని ఆయన అన్నారు. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని అన్నారు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కల్తీ కల్లును అరికట్టడంలో ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## రాజ్యసభలో టీడీపీ ఎంపీ సానా సతీష్ బాబు
## ప్రశ్నలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమాధానం

* నేటి నుంచి పార్లమెంటు వర్షా కాల సమావేశాలు
* డీఎంఎఫ్ నిధులపై ప్రశ్నలు అడిగిన సానా సతీష్ బాబు
* వివిధ ప్రాజెక్టుల వివరాలు అందించిన కిషన్ రెడ్డి

గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) కింద సేకరించిన నిధులు, వాటి వినియోగంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వివరాలు వెల్లడించారు. టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, ముఖ్యంగా కాకినాడ జిల్లాలో డీఎంఎఫ్ నిధుల వినియోగం, ఖనిజాల వెలికితీత ద్వారా వచ్చిన ఆదాయంపై సమాచారం ఇచ్చారు. నేడు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎంఎఫ్ కింద సేకరించిన మొత్తం నిధులను, జిల్లాల వారీగా వివరాలు తెలియజేయాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అడిగారు. ముఖ్యంగా, కాకినాడలో వెలికితీసిన ఖనిజాల జాబితా మరియు వాటి నుండి వచ్చిన ఆదాయం, అలాగే డీఎంఎఫ్ నిధులను ఉపయోగించి అధిక ప్రాధాన్యత మరియు ఇతర ప్రాధాన్యతా రంగాలలో పూర్తయిన, కొనసాగుతున్న మరియు పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను కూడా అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో, కిషన్ రెడ్డి కాకినాడ జిల్లాలో డీఎంఎఫ్ కింద మంజూరైన ప్రాజెక్టుల వివరాలను అందించారు.

* **కాకినాడలో డీఎంఎఫ్ ప్రాజెక్టుల పురోగతి:**

**అధిక ప్రాధాన్యత ప్రాజెక్టులు:** కాకినాడకు అధిక ప్రాధాన్యత కింద 125 ప్రాజెక్టులు మంజూరు కాగా, అందులో 59 పూర్తయ్యాయి. 9 ప్రాజెక్టులు రద్దయ్యాయి, మరియు 57 ప్రాజెక్టుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

**ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టులు:** ఇతర ప్రాధాన్యతా రంగాల కింద మంజూరైన 169 ప్రాజెక్టులలో 10 పూర్తయ్యాయి, 121 రద్దయ్యాయి. మిగిలిన వాటిపై స్పష్టమైన సమాచారం లేదు.

* **డీఎంఎఫ్ నిధుల కేటాయింపు – జిల్లాల వారీగా:**

202425 ఆర్థిక సంవత్సరంలో డీఎంఎఫ్



నిధుల కేటాయింపులో నంద్యాల, కడప జిల్లాలు ముందున్నాయి. నంద్యాల జిల్లాకు అత్యధికంగా రూ.18.46కోట్లు కేటాయించారు. ఆ తర్వాత కడప జిల్లాకు రూ.15.17 కోట్లు కేటాయించారు. అతి తక్కువ నిధులు పొందిన జిల్లాలలో కృష్ణా, అల్లూరి సీతారామరాజు, మరియు విశాఖపట్నం ఉన్నాయి.

* **కాకినాడ జిల్లాలో ఖనిజ ఆదాయం:**

కాకినాడ జిల్లాలో ఖనిజాల వెలికితీత మరియు తద్వారా లభించిన ఆదాయం వివరాలను కూడా కిషన్ రెడ్డి వెల్లడించారు. కాకినాడలో వెలికితీసిన లేటరైట్ ఖనిజం ద్వారా రూ.36.86 కోట్ల ఆదాయం లభించిందని తన సమాధానంలో పేర్కొన్నారు.

## ఇద్దరు తెలంగాణ వాసులను వరించిన చేనేత పురస్కారాలు

కేంద్ర చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ 2024 సంవత్సరానికి గాను చేనేత రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు ప్రకటించింది. ఈ సంవత్సరం 5 సంత్ కబీర్ అవార్డులు 19 జాతీయ చేనేత అవార్డులు సహా మొత్తం 24 మందికి కేంద్రం అవార్డులు ప్రకటించింది. మొత్తం 19 మందిని చేనేత అవార్డులకు ఎంపిక చేయగా ఇందులో తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు ఎంపిక అయ్యారు. యువ చేనేత విభాగంలోగూడ పవన్, మార్కెటింగ్ విభాగంలో గజం నర్మదకు అవార్డులు వరించాయి. వీటిని 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 7న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. అయితే వీరిద్దరిది యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక కావడం గమనార్హం. గూడ పవన్ సహజ సిద్ధమైన రంగులను పట్టుదారానికి అద్ది జిఐ



ట్యాగ్ పొందిన తేలియా రుమాల్ డిజైన్‌తో పట్టుచీరను నేశారు. ఈ చీరలు ప్రాచీన సంప్రదాయం ప్రతిబింబించి ఆకృతులు అద్ది ముడతలు పడని మృదుత్వంతో చీరను రూపొందించారు. ఇక పుటపాక గ్రామానికి చెందిన గజం నర్మద హైదరాబాదులో నరేందర్ హ్యాండ్లూమ్స్ పేరుతో చేనేత వస్త్రాల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ప్రతిఏటా చేనేత వస్త్రాల అమ్మకంలో 8 కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తున్నది. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చేనేత అవార్డుల 2024 పురస్కారంలో మార్కెటింగ్ విభాగంలో ఆమెకు అవార్డు వరించింది.

## ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు రివర్స్ అయ్యాయి

* తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఇదివరకు ఏపీలో 10 ఎకరాలు వచ్చేదన్న హరీశ్ రావు
* ఇప్పుడు ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాలు వస్తోందన్న మాజీ మంత్రి
* రాష్ట్రంలోని మెజార్టీ పరిషత్‌లు గెలుచుకుంటామని హరీశ్ రావు ధీమా

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, తెలంగాణలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక భూముల ధరలు రివర్స్ అయ్యాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఏపీలో పది ఎకరాలు వచ్చేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఏపీలో ఎకరం భూమి అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాలు వస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక



తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ, మరో రెండేళ్లు కాంగ్రెస్ పాలన కొనసాగితే భూముల రేట్లు సగానికి పడిపోతాయని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రుణమాఫీ 30 పైసలు, ఎగ్గొట్టింది 70 పైసలు అని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం రాష్ట్రంలోని 31 జిల్లా పరిషత్‌లలో 16-18 బీఆర్ఎస్ సొంతం చేసుకోబోతుందని తేలిందని అన్నారు. సిద్దిపేటలోని మెజార్టీ మండలాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేది, కాంగ్రెస్ హయాంలో ఎలా అయిందో ప్రజలకు అర్థమైందని అన్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో లక్షా 68 వేల ఉద్యోగాలు ఇచ్చారని ఆయన వెల్లడించారు. నాడు అశోక్ నగర్ వెళ్లిన రాహుల్ గాంధీ ఇప్పుడు పత్తా లేడని విమర్శించారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి అశోక్ నగర్‌లో విద్యార్థులు, నిరుద్యోగులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయని అన్నారు.



## బండి సంజయ్ తో మల్లారెడ్డి కోడలు భేటీ

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు భేటీ అయ్యారు. నేడు మేకలమండి బీజేపీ లీడర్ ఇంట్లో కేంద్రమంత్రితో కలిసి మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి లంచ్ కి అటెండ్ అయ్యారు. అయితే ప్రీతిరెడ్డి ప్రస్తుతం గులాబీ పార్టీలో కొనసాగుతుండగా.. వీరి భేటీ ప్రస్తుతం ఇరు పార్టీల్లో హాట్ టాపిక్‌గా మారింది. అంతే కాకుండా నిన్న పాతబస్తీలో జరిగిన బోనాల వేడుకలో బండి సంజయ్ ఫోటోతో ప్రీతిరెడ్డి ఫ్లెక్సీలు వెలిశాయి. కాగా నేడు వారు ఇరువురు ప్రత్యేక సమావేశం కావడం వెనుక ఏమై ఉండవచ్చునని రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రీతిరెడ్డి త్వరలోనే బీజేపీలో చేరనుందని, అందుకే బీజేపీ నాయకులతో చర్చలు జరుపుతోందని వార్తలు వినిపిస్తున్నాయి.

## రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ బాటలో నడిపిస్తున్నాం..

శాంతిభద్రతల పర్యవేక్షణ లో భాగంగా ప్రజారక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు అన్నారు. సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో నూతనంగా నిర్మితమైన పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్ట వ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా గణపురం మండలం చెల్పూర్‌లో రూ.5.50 కోట్లు కేటి పిపి సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సంక్షేమంగా పనిచేస్తున్నామని కొనియాడుతూ ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిక అని, మహిళలకు మహిళా శక్తి కార్యక్రమం ఏర్పాటు చేసి ఆర్ టి సి బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ పవర్ కేంద్రాలు, ధాన్యం సేకరణ కేంద్రాలు, మహిళా క్యాంటీన్లు, అమ్మ ఆదర్శ



పాఠశాలలు లాంటి కార్యక్రమాలు ఆడబిడ్డలను ముందు పెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 8 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్న 10 నెలలో రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని, రైతు భరోసా 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రూ. 500లకె గ్యాస్ సిలిండర్, పేదలకు మెరుగైన వైద్యసేవలకు రూ. 10 లక్షలు ఆరోగ్య శ్రీ ఇస్తున్నామని, 5 లక్షల కొత్త రేషన్ కార్డు లతో పాటు 16 లక్షల కొత్త పేర్లను పాత కార్డులలో నమోదు చేశామని తెలిపారు.




టెట్ అభ్యర్థులకు బిగ్ అలర్ట్. తెలంగాణ టీచర్

## రేపు టెట్ ఫలితాల విడుదల

ఎలిజిబిలిటీ టెస్ట్ (TG TET) 2025 జూన్ సెషన్ ఫలితాలు రేపు విడుదల కానున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ ఫలితాలు ఆధికారిక వెబ్‌సైట్స్ https://tgtet.aptonline.in/tgtet/ మరియు https://schooledu.telangana.gov.in/ లో అందుబాటులో ఉంటాయి. ఈమేరకు రాష్ట్ర విద్యాశాఖ ఓ ప్రకటన జారీ చేసింది. TG TET 2025 పరీక్ష జూన్ 18 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించబడింది. ప్రాథమిక కీ ఇప్పటికే విడుదల కాగా.. రేపు ఫలితాలతో పాటు తుది ఆన్సర్ కీ కూడా విడుదల కానుంది.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు..

### 442 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్




**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల ఎగువన ముగిసింది. ఆటో, రియాల్టీ, మెటల్, ప్రైవేట్ బ్యాంకుల షేర్లు రాణించడంతో లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,918.53 పాయింట్ల వద్ద సెన్సెక్స్ లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత సెన్సెక్స్ కాస్త ఒడిదుడుకులను ఎదుర్కొన్నది. చివరలో కొనుగోళ్లతో లాభపడింది. ఇంట్రాడేలో 81,518.66 కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,274.03 పాయింట్ల మార్క్‌ను తాకింది. చివరకు 442.62 పాయింట్లు పెరిగి.. 82,200.34 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 122.30 పాయింట్లు పెరిగి 25,090.70 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరగ్గా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. రంగాలవారీగా చూస్తే ఆటో, క్యాపిటల్ గూడ్స్, ప్రైవేట్ బ్యాంక్, పవర్, రియాల్టీ, మెటల్ 0.5-1 శాతం పెరిగాయి.

ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసీజీ 0.4-1 శాతం పతనమయ్యాయి. నిఫ్టీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎం అండ్ ఎం లాభపడ్డాయి. ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, హెచ్‌సీ ఎల్ టెక్, ఐషర్ మోటార్స్ నష్టపోయాయి. చైనా సంస్థ తిలక్‌నగర్ ఇండస్ట్రీస్‌తో బైండింగ్ టర్మ్ షీట్‌పై ఒప్పందం చేయడంతో బీఎల్‌డబ్ల్యూ ఆరు నెలల్లో గరిష్టానికి చేరాయి. ఎంఆర్‌పీఎల్ షార్స్ క్యూ1లో నష్టాల నేపథ్యంలో 6.6 శాతం పడిపోయింది. క్యూ1 లాభాలను చూపించినా ఏయూ స్మాల్ ఫైనాన్ బ్యాంక్స్ షేర్లు 5శాతానికిపైగా క్షీణించాయి.

ఆర్‌వీఎన్‌ఎల్ నుంచి ఆర్డర్‌ను అందుకున్న ఐఆర్‌కాన్ ఇంటర్నేషనల్ షేర్లు 2 శాతం పెరిగాయి. మాస్టెక్ షేర్లు 7 శాతం పెరిగాయి. బంధన్ బ్యాంక్ షేర్లు క్యూ1 లాభం 65శాతం తగ్గడంతో 2.5 శాతం పడిపోయాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు వన్-టైమ్ లాభంతో 3 శాతం తగ్గాయి. బీఎస్ఈలో 150కి పైగా స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయిలను తాకాయి. ఇందులో యూటీఐ, ఏఎంసీ, యూపీఎల్, ఆటమ్ ఇన్వెస్ట్‌మెంట్, దాల్మియా భారత్, ఆధార్ హౌసింగ్, ముత్తూట్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఈఐడీ ప్యారీ, హెచ్‌డీఎఫ్‌సీ, విశాల్ మెగా మార్ట్, చోళమండలం ఫైనాన్షియల్ హోల్డింగ్స్ ఉన్నాయి.

## యూపీఐ చెల్లింపుల్లో మనమే టాప్..!




**న్యూఢిల్లీ:** భారతదేశం యూపీఐ చెల్లింపులలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ప్రతి నెల 1800 కోట్లకు పైగా లావాదేవీలు జరుగుతున్నాయి. జూన్ 2024లో 24.03 లక్షల కోట్ల రూపాయల లావాదేవీలు నమోదయ్యాయి. 49.1 కోట్ల మంది ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని ఉపయోగిస్తున్నారు.

ఇప్పుడంతా డిజిటల్ కాలం అయిపోయింది. ఫిజికల్ క్యాష్ తీసుకోవడం ఇవ్వడం చాలా వరకు తగ్గిపోయిందనే చెప్పాలి. చిన్నా పెద్దా అన్ని అవసరాలకు కూడా యూపీఐనే వాడేస్తున్నారు. ప్రస్తుతం ఇండియాలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు పెరిగిపోయారు. అందుకు తగ్గట్టే.. డిజిటల్ చెల్లింపులు కూడా భారీగా పెరిగాయి. ఎంతలా అంటే యూపీఐ లావాదేవీల్లో ప్రపంచంలోనే ఇండియా నంబర్ వన్‌గా నిలిచింది. ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ సంస్థ తన నివేదికలో వెల్లడించింది.

నేడు మన దేశంలో ప్రతి నెలా 1800 కోట్లకు పైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఐఎంఎఫ్ తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్లు యూపీఐ ద్వారా బదిలీ అయ్యాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి. 2024లో ఇదే నెలలో 13.88 బిలియన్ లావాదేవీలు కాగా.. ప్రస్తుతం 32 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు యూపీఐ సేవలను అందిస్తున్నాయి. దేశంలో మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ప్రపంచంలో రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క మన దేశంలోనే జరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి ఏడు దేశాల్లో యూపీఐ సేవలను అనుమతిస్తున్నాయి. బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వు బ్యాంకు యోచిస్తోంది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీల వల్ల యూపీఐ చెల్లింపులు ప్రజల్లో ఇంత ఆదరణ పొందాయి.

## మళ్లీ పెరిగిన పసిడి ధరలు..



**న్యూఢిల్లీ:** బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల ఆల్‌టైమ్ హైకి చేరిన పసిడి ధర.. తగ్గినట్లే తగ్గి మళ్లీ లక్ష మార్క్ దాటింది. అటు వెండి కూడా ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. ఇలా గోల్డ్, సిల్వర్ ధరలు నాన్‌స్టాప్‌గా పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. తాజాగా.. బంగారం ధర మళ్లీ పెరగగా.. వెండి ధర స్థిరంగా కొనసాగుతోంది. జులై 21 2025 సోమవారం ఉదయం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,00,150 ఉంటే.. 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,800 లుగా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ. 110 మేర ధర పెరిగింది. వెండి ధర కిలో రూ.1,16,000 గా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,00,150 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,800 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,26,000 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,26,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,300, 22 క్యారెట్ల ధర రూ.91,950 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,16,000 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,150 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,800 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,26,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,150, 22 క్యారెట్ల ధర రూ.91,800 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,16,000 లుగా ఉంది.

# ఆసియా కప్‌పై నీలినీడలు..

### 800 కోట్ల ఆదాయం కోల్పోనున్న పీసీబీ..!



**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు ఇప్పట్లో జరిగేలా లేవు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే అదే అనిపిస్తోంది. పాక్‌తో ఆడే ప్రసక్తే లేదని టీమిండియా మాజీ ఆటగాళ్లు తేల్చి చెప్పడంతో.. వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్‌లో ఆదివారం ఇరుజట్లు తలపడాల్సిన మ్యాచ్ రద్దు అయింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులోనూ ఇరు దేశాల మధ్య క్రికెట్‌కు ఆస్కారమే లేదనే వార్తలు వినిపిస్తున్నాయి. దాంతో ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఆసియా కప్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. టోర్నీ నిర్వహణపై అనిశ్చితి నెలకొన్న వేళ.. భారీ ఆదాయం సమకూర్చుకోవాలనుకున్న క్రికెట్ బోర్డుకి షాక్ తగిలినట్టే. ఈ ఏడాది పురుషుల ఆసియా కప్ నిర్వహణతో 8.8 బిలియన్లు అంటే రూ. 800 కోట్లు ఆర్జించాలని పీసీబీ అనుకుంది. ఐసీసీ, ఆసియా క్రికెట్ కౌన్సిల్ సంయుక్తంగా నుంచి ఈ ఈవెంట్ ద్వారా వచ్చే ఈ సొమ్ముతో ఆర్థికంగా బలపడాలని పాక్ బోర్డు ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ, బీసీసీఐ ఇచ్చిన షాక్‌తో ఎక్కడ టోర్నీ తటస్థ వేదికకు తరలిపోతుందేమోనని పీసీబీ ఆందోళన చెందుతోంది.

'ఆసియా కప్ నిర్వహణతో వచ్చే ఆదాయంతో మా దేశంలో క్రికెట్ విస్తరణకు ఎంతో పనికొస్తుందని అనుకున్నాం. ఐసీసీ, ఏసీసీల సహకారంతో జరిగే ఈ టోర్నీ ద్వారా 800 కోట్లు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. కానీ, టోర్నీ షెడ్యూల్‌తో పాటు వేదికలు ఇంకా ఖరారు కాలేదు' అని పీసీబీ అధికారి ఒకరు వాపోయారు. శ్రీలంక, అఫ్గనిస్థాన్‌లో ఆసియా కప్ ఆడేందుకు అభ్యంతరం లేదని బీసీసీఐ అంటోంది. ఈ నేపథ్యంలో ఈ టోర్నీ షెడ్యూల్‌పై చర్చించడానికి జూలై 24న ఆసియా క్రికెట్ మండలి సమావేశం కానుంది. ఈ మీటింగ్‌లో వేదికలపై స్పష్టత వస్తుందని సమాచారం. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరగాల్సి ఉంది.



#### హైబ్రిడ్ వేదికలపై..

ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌తో భారత్ కొన్నేళ్లుగా అంటీముట్టనట్టే ఉంటోంది. చిరకాల ప్రత్యర్థి ఆతిథ్యమిచ్చే ఐసీసీ టోర్నీల్లో ఆడబోమని బీసీసీఐ తెగేసి చెప్పడంతో హైబ్రిడ్ వేదికలపై టీమిండియా మ్యాచ్‌లను నిర్వహిస్తోంది ఐసీసీ. అయితే.. పహల్గాం దాడి తర్వాత దాయాదితో క్రికెట్ అనే ముచ్చటే లేదని బీసీసీఐ స్పష్టం చేసింది. అంతేకాదు వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీల్లో రెండు జట్లను ఒకే గ్రూప్‌లో చేర్చవద్దని ఐసీసీకి రాజీవ్ శుక్లా లేఖ కూడా రాశాడు. సో.. అప్పటి నుంచి ఆసియా కప్ నిర్వహణపై అనిశ్చితి మొదలైంది. పాక్ గడ్డపై ఈ ఏడాది జరగాల్సిన ఈ టోర్నీకి భారత జట్టును పంపబోయని బోర్డు ఇప్పటికే చెప్పింది. దాంతో, నిరుడు ఆసియా కప్ మాదిరిగానే ఈసారి కూడా హైబ్రిడ్ తరహాలోనే ఈవెంట్‌ను నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## మేం ఆ రెండు పాయింట్లకు అర్హులం : పాక్ జట్టు ఓనర్




**న్యూఢిల్లీ:** లెజెండ్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో పాకిస్తాన్‌తో ఆడటానికి భారత్ నిరాకరించిన తర్వాత టోర్నీలో గందరగోళం నెలకొన్నది. ఈ మ్యాచ్ రద్దు కావడంతో టోర్నీని ముందుకు తీసుకెళ్లడంలో నిర్వాహకులు ఇబ్బందిపడుతున్నారు. అయితే, చాంపియన్‌షిప్ టోర్నీలో తొలి మ్యాచ్ ఆదివారం పాకిస్తాన్‌తో జరగాల్సి ఉండగా.. శిఖర్ ధావన్, ఇర్ఫాన్ పఠాన్, హర్భజన్ సింగ్, కెప్టెన్ యువరాజ్ సింగ్ వంటి ప్లేయర్ పహల్గాం ఉగ్రదాడి, ఆ తర్వాత నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ దేశంతో మ్యాచ్‌ను ఆడేందుకు నిరాకరించారు. ఈ క్రమంలో టోర్నీ నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేశారు. అయితే, రెండు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తే మరోసారి ఇరుదేశాల మధ్య మ్యాచ్ జరిగే అవకాశం ఉంది.

ఈ క్రమంలో టోర్నీ నిర్వాహకులు మరోసారి పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిందే. భారతదేశం మ్యాచ్ ఆడకూడదని ఇప్పటికే నిర్వాహకులకు సమాచారం ఇచ్చింది. మ్యాచ్ రద్దయిన నేపథ్యంలో పాయింట్ల కేటాయింపుపై సమస్య తలెత్తుతున్నది. భారత్-పాకిస్తాన్ కూడా ఫైనల్‌లో తలపడేందుకు అవకాశం ఉంది. అయితే, ఇదంతా పాయింట్ల పట్టికపైనే ఆధారపడి ఉండనున్నది. సెమీ ఫైనల్స్ తర్వాతే ఈ విషయంలో స్పష్టత వస్తుంది. అయితే, పాక్ జట్టు టీమ్ యజమాని కమిల్ ఖాన్ టోర్నీ భవిష్యత్‌పై మాట్లాడుతూ.. చాంపియన్‌షిప్ షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుందని, ఇకపై ఎలాంటి మార్పులు ఉండవని పేర్కొన్నాడు. నాకౌట్‌లలో రెండు జట్లు మళ్లీ తలపడాల్సి వస్తే డబ్ల్యూసీఎల్ చర్యలు తీసుకుంటుందని.. మిగిలిన అన్ని మ్యాచులు జరుగుతున్నాయని.. షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందని చెప్పాడు.

సెమీ-ఫైనల్స్, ఫైనల్స్ విషయానికొస్తే, తాము సెమీఫైనల్‌కు చేరుకుంటు నాలుగు పాయింట్లు ఉంటాయని చెప్పాడు. భారత జట్టు మ్యాచ్ నుంచి వైదొలిగినందున పాక్ జట్టుకు రెండు పాయింట్లు ఇస్తారని.. నిబంధనల ప్రకారం తాము ఈ రెండు పాయింట్లకు అర్హులమని చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉండగా.. ఆస్ట్రేలియా మాజీ ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ సైతం ఈ మ్యాచ్‌పై స్పందించాడు. ఈ విషయంలో తన అభిప్రాయం చెప్పమని కోరగా.. ఇదో కఠినమైన ప్రశ్న అని తెలిపాడు. ఇరుదేశాలను తాను ప్రేమిస్తున్నానని.. ఇద్దరు తమను తాము అభినందించే స్థితికి చేరుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపాడు. టోర్నీ కోసమే ఇక్కడికి వచ్చామని.. ఆస్ట్రేలియా, భారతదేశం, దక్షిణాఫ్రికా అందరిని కలుపుకొని ఉన్నామని వ్యాఖ్యానించాడు.

## నాలుగో టెస్టు తుది జట్టులో బుమ్రా..

### హింట్ ఇచ్చిన సిరాజ్



**న్యూఢిల్లీ:** అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కీలకమైన నాలుగో టెస్టుకు ఒక్క రోజే ఉంది. సిరీస్‌లో వెనకబడిన భారత జట్టుకు చావోరేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్ ఇది. సిరీస్‌ను సమం చేయాలంటే గెలవక తప్పని టెస్టులో జస్ప్రీత్ బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఆకాశ్ దీప్ గాయంతో అందుబాటులో లేడు. ఇక ఏస్ పేసర్ బుమ్రా కూడా ఆడకుంటే పరిస్థితి ఏంటీ? అనే ప్రశ్నలు తలెత్తిన వేళ మహ్మద్ సిరాజ్ ఊహాగానాలకు తెరదించాడు. ఓల్డ్ ట్రఫోర్డు టెస్టు తుది జట్టులో బుమ్రా ఉండడం ఖాయమని చెప్పాడీ స్పీడ్‌స్టర్.

కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత జట్టు మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్‌లో నెట్స్‌లో చెమటోడ్చుతోంది. కీలకమైన ఈ టెస్టులో బుమ్రా ఆడడంపై కోచ్ గంభీర్ గానీ, కెప్టెన్ గిల్ గానీ నోరు మెదపడం లేదు. మ్యాచ్ విన్నర్ అయిన బుమ్రా ఈ మ్యాచ్ ఆడకుంటే ఇంగ్లండ్ లబ్ధి పొందడం ఖాయం అనిపించింది. కానీ, జట్టుకు అవసరమైనప్పుడు నేనున్నానంటూ మైదానంలోకి దిగే యార్కర్ కింగ్ ఓల్డ్ ట్రఫోర్డ్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడట. ఈ విషయాన్ని సిరాజ్ వెల్లడించాడు.

'సీనియర్ పేసర్ అయిన బుమ్రా కచ్చితంగా నాలుగో టెస్టు ఆడుతాడు. అందులో సందేహమే లేదు' అని చెప్పాడీ పేస్ గన్. అయితే.. వరసగా అవకాశాలు ఇచ్చినా విఫలం అవుతున్న కరుణ్ నాయర్‌పై వేటు పడనుందని టాక్. అతడి బదులు సాయి సుదర్శన్ ఆడే అవకాశముంది. ఎడమ మోకాలి గాయంతో సిరీస్‌కు దూరమైన నితీశ్ రెడ్డి స్థానంలో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి రావచ్చు.

భారత స్క్వాడ్ (నాలుగో టెస్టు కోసం) : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, సిరాజ్, ప్రసిద్ కృష్ణ, ఆకాశ్ దీప్, కుల్దీప్ యాదవ్, అన్షుల్ కంభోజ్.

బర్మింగ్‌హమ్‌లో సూపర్ విక్టరీతో లార్డ్స్‌కు వెళ్లిన భారత జట్టు అనూహ్యంగా ఓడిపోయింది. బుమ్రా ఐదు వికెట్లతో రాణించినా.. జడేజా అద్భుతంగా పోరాడినా 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక మ్యాచ్‌ను అప్పగించింది. దాంతో, ఐదు టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

# టీమిండియాకు వరుస ఎదురుదెబ్బలు..

### మోకాలి గాయంతో నితీశ్ ఔట్




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ సమం చేయాలనే కసితో ఉన్న భారత జట్టుకు వరుసగా ఎదురుదెబ్బలు తలుగుతున్నాయి. ప్రధాన ఆటగాళ్లు ఒకరి తర్వాత ఒకరు గాయాల బారిన పడుతున్నారు. ఇప్పటికే బర్మింగ్‌హమ్ టెస్టు హీరో ఆకాశ్ దీప్ సెలెక్షన్‌కు అందుబాటులో లేడు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ సైతం వేలి గాయంతో సిరీస్ నుంచి వైదొలిగాడు. అంతలోనే నితీశ్ కుమార్ రెడ్డి కూడా అనూహ్యంగా సిరీస్‌కు దూరమయ్యాడు. లార్డ్స్ టెస్టులో బౌలింగ్‌తో ఆకట్టుకున్న ఈ తెలుగు కుర్రాడు మోకాలి గాయంతో బాధ పడుతున్నాడు. సో.. కీలకమైన చివరి రెండు మ్యాచులకు గిల్ సేన ఈ యువ ఆల్‌రౌండర్ సేవల్ని కోల్పోనుంది.

భారత్, ఇంగ్లండ్‌ల మధ్య నాలుగో టెస్టు మాంచెస్టర్‌లో జూలై 23 బుధవారం జరుగనుంది. ఇప్పటికే ఈ సిటీకి చేరుకున్న భారత జట్టు నెట్స్ ప్రాక్టీస్‌లో చెమటోడ్చుతోంది. మ్యాచ్‌కు ఒకరోజు మాత్రమే ఉందనగా నితీశ్ రెడ్డి మోకాలి గాయంతో జట్టుకు దూరమయ్యాడు. ఇంతకు అతడు ఎలా గాయపడ్డాడు? అనేది తెలియడం లేదు. అయితే.. సోమవారం నితీశ్‌కు స్కానింగ్ పరీక్షలు నిర్వహించగా.. అతడి ఎడమ మోకాలికి తీవ్రమైన గాయం అయినట్టు వైద్యులు గుర్తించారు. దాంతో, అతడు చికిత్స కోసం స్వదేశం తిరిగి రానున్నాడు. ఈ యువ ఆల్‌రౌండర్ స్థానాన్ని శార్దూల్ ఠాకూర్ భర్తీ చేసే అవకాశముంది.

#### అన్షుల్‌కు చోటు..

బర్మింగ్‌హామ్‌లో 9 వికెట్లతో ఇంగ్లండ్‌ను దెబ్బతీసిన ఆకాశ్ దీప్ గాయపడ్డాడు. అతడు మాంచెస్టర్ టెస్టులో ఆడడం సందేహంగా ఉంది. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ సైతం గాయంతో బాధ పడుతున్నాడు. కోలుకుని జట్టుతో కలుస్తాడనుకుంటే అర్ష్‌దీప్ సైతం వేలి గాయంతో సిరీస్ నుంచి వైదొలిగాడు. ఈ పరిస్థితుల్లో ఇంగ్లండ్ లయన్స్‌పై వికెట్ల వేట కొనసాగించిన యువ పేసర్ అన్షుల్ కంభోజ్ ను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు సెలెక్టర్లు. పేస్ దళంతో పాటు మిడిలార్డర్ కూర్పు ఇప్పుడు కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్‌కు సవాల్‌గా మారింది.

# వీరమల్లు మూవీ కోసం చాలా కష్టపడ్డాం

### మూవీని ప్రమోట్ చేయడం నాకు తెలియదు
### ఎఫ్‌డీసీ చైర్మన్‌గా ఏఎం రత్నం పేరు సిఫారసు
### మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి

**టాకీస్:** పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీక్రి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరపున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న



నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో



పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు- నటి నిధి అగర్వాల్ అన్నారు.

# ఎర్రటి చీరలో చెర్రీలా..




### అందంతో చంపేస్తున్న నిధి అగర్వాల్

టాకీస్: గ్లామర్‌తో కుర్రకారు మనసును తన వైపుకు లాక్కునే ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎప్పుడూ తన అంద చందాలతో కుర్రకారు మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ చీరలో ఎర్ర జామ పండులా తన అందాలతో యూత్‌ను మాయ చేస్తుంది. రెడ్ కలర్ చీరలో అచ్చం అప్సరలా ఉన్న ఫొటోలను ఈ అమ్మడు తన ఇన్ స్టాలో షేర్ చేసింది. అందులో ఈ ముద్దుగుమ్మను చూస్తే అప్సరే నేలకు దిగివచ్చిందా అనక మానరు అంతలా తన అందంతో ఆగం చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బ్యూటీ నిధి అగర్వాల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. మార్వాడి కుటుంబంలో జన్మించిన ఈ చిన్నది మోడలింగ్ చేసి, తద్వారా సినిమాల్లోకి అడుగుపెట్టి తన నటనతో అందరినీ ఆకట్టుకుంటుంది. నిధి అగర్వాల్ 2017 లో మున్నా మైఖేల్ అనే హిందీ సినిమాతో నటిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ ఫలితం ఎలా ఉన్నా ఈ అమ్మడుకు మాత్రం మంచి ఫేమ్ వచ్చింది. దీంతో తర్వాత అక్కినేని నాగచైతన్య నటించిన సవ్యసాచి అనే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.ఈ సినిమాలో నటించినప్పటికీ ఈ అమ్మడుకు అంతగా గుర్తింపు రాలేదు అనే చెప్పాలి. తెలుగు అభిమానులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. తర్వాత పూరి జగన్నాథ్, రామ్ కాంబోలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ లభించింది.ఈ సినిమాతో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ వచ్చింది. మూవీ కూడా హిట్ అవ్వడంతో తొలి హిట్ తన ఖాతాలో వేసుకొని, మంచి ఫేమ్ సొంతం చేసుకుంది. కానీ ఊహించిన విధంగా బెస్ట్ అవకాశాలు మాత్రం ఈ అమ్మడు సొంతం చేసుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లులో పవన్ కళ్యాణ్ కు జోడిగా నటిస్తోంది. ఈ మూవీ జూలై23న విడుదల కానున్న విషయం తెలిసిందే. దీంతో మూవీ టీం ప్రమోషన్స్ జోరు పెంచింది. ఈ క్రమంలోనే అందాల ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ తన అందాలతో నెట్టింట్లో రచ్చ చేస్తుంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇన్ స్టాలో చీరలో ఉన్న ఫొటోలు షేర్ చేసింది.అందులో ఈ బ్యూటీ ఎరుపు చీరలో అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు



టాకీస్: రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురు చూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకు న్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్కవుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్కవుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతు న్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉ త్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తు న్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.

# వరల్డ్ ఆఫ్ కాంతార గ్లింప్స్ విడుదల..

**టాకీస్:** ఇప్పుడు సౌత్ పరిశ్రమ నుండి వస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ కాంతార చాప్టర్ 1. కన్నడలో తెరకెక్కిన 'కాంతార' ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడంతో ఈ మూవీకి ప్రీక్వెల్ తెరకెక్కించాడు రిషబ్ శెట్టి. చిత్రానికి సంబంధించిన ప్రీక్వెల్‌ను మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ఇటీవల రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా 'కాంతార చాప్టర్ 1' నుంచి మేకర్స్ ఓ పవర్‌ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయగా, దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఓ చేతిలో గొడ్డలి, మరో చేతిలో కవచం తో యుద్ధం చేస్తున్న రిషబ్ శెట్టి పోస్టర్‌లో కనిపించి అలరించాడు. రిషబ్ శెట్టి ఈ చిత్రాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాతో మరోసారి పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించేందుకు ఆయన రెడీ అవుతున్నాడు.

ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా హొంబాలే ఫిలింస్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. మూవీని గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేస్తున్నారు. 'కాంతారా ఛాప్టర్-1' చిత్రం కోసం అంతర్జాతీయ సాంకేతిక నిపుణులు పనిచేశారు. 500 మంది ఫైటర్లు, 3000 మంది జూనియర్ ఆర్టిస్టులతో తీసిన యుద్ధ ఘట్టం భారతీయ సినిమా చరిత్రలోనే ఓ రికార్డని మేకర్స్ తెలియజేశారు. హొంబలే ఫిల్మ్స్ చిత్రాన్ని నిర్మించగా, ఈ చిత్రంకి సంబంధించిన గ్లింప్స్ తాజాగా విడుదల చేశారు. మూడేళ్ల నుండి షూటింగ్ సాగుతుండగా, ఈ మూవీ షూటింగ్ ఎట్టకేలకి పూర్తైంది. ఈ సందర్భంగా



వరల్డ్ ఆఫ్ కాంతార పేరిట మేకింగ్ వీడియో విడుదల చేశారు.

కాతార చాప్టర్ 1 మూవీ ఎలా ఉండనుంది? సెట్స్ ఎలా ఉంటాయి అనేది వీడియోలో చూపించారు. తొలి భాగంతో పోలిస్తే ఈ సారి సెట్స్ చాలా గ్రాండియర్‌గా ఉంటాయని వీడియో ద్వారా అర్థమవుతుంది. నా ఊరు, అక్కడి సంప్రదాయాలని చూపించాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా తీసానని ,ఇందుకోసం మూడేళ్లపాటు కృషి చేశాం. దాదాపు 250 రోజుల పాటు షూటింగ్ జరిపామని రిషబ్ శెట్టి అన్నారు. ఇక చిత్ర షూటింగ్ పూర్తి కావడంతో, ఈ మూవీ అక్టోబర్ 2న వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా విడుదలైన వీడియో నెటిజన్స్ ని టంతగానో ఆకట్టుకుంటుంది.

# కోట మృతి సినీరంగానికి తీరని లోటు

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మోహన్ బాబు

టాకీస్: ఇటీవల కోట శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణవార్త విని తీవ్ర దిగ్భాంతికి గురయ్యానని నటు-డు మంచు మోహన్‌బాబు తెలిపారు. తన బ్యానర్‌లో వచ్చిన చాలా సినిమాల్లో కోటతో కలిసి నటించానన్నారు. ఆయన విలన్‌గా, కామెడియన్‌గా ఏ డైలాగ్ అయినా అవలీలగా చెప్పే గొప్ప నటు-డు కోట అని మంచు మోహన్‌బాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. అప్పటి, ఇప్పటి హీరోలతో కలిసి పని చేసిన కోట శ్రీనివాసరావు మరణం సినీ పరిశ్రమని విషాదంలో ముంచెత్తింది.ఇక కోట మృతి చెందిన సమయంలో చాలా మంది ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అయితే ఆ రోజు మోహన్ బాబు రాలేదు. ఈ సందర్భంగా సోమవారం కోట కుటుంబాన్ని పరామర్శించారు మంచు మోహన్ బాబు. ఈ సందర్భంగా ఆయన కోటతో తన సన్నిహిత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోట శ్రీనివాసరావు మా కుటుంబానికి అత్యంత ఆప్తులు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా, మా కుటుంబానికి, అలాగే తెలుగు సినీ



పరిశ్రమకు తీరనిలోటు- అని మోహన్ బాబు ఎమోషనల్‌గా మాట్లాడారు. ఆయన మరణించిన రోజు తాను హైదరాబాద్‌లో లేకపోవడం బాధాకరమని, ఆ వార్త తనను ఎంతో కలచివేసిందని చెప్పారు. కోట శ్రీనివాసరావు లేని లోటు- తీర్చలేనిది. ఆయన నటన, సంభాషణల శైలి తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని మోహన్ బాబు భావోద్వేగంగా మాట్లాడారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.